చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

● సీనియర్ సివిల్ జడ్జి అజేశ్ కుమార్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 8 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి అజేశ్ కుమార్ అన్నారు.శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల దినోత్సవంలో బాగంగా విద్యార్థులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి న్యాయ సలహాలు, సూచనలు, చట్టాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో న్యాయవాదులు రాజలింగం, లింగాగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నిర్మల్ అర్బన్ : న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అజేశ్ కుమార్

సైబర్ నేరాలపై అవగాహన

సోన్, డిసెంబర్ 8: నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్ గ్రామంలోని శుక్రవారం ఎఎస్సై దేవన్న ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలంలో అంతర్జాలంలో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. మొబైల్ ఫోన్లో వచ్చే ఓటీపీలను ఎవరికి చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల గంగయ్య, మాజీ సర్పంచ్ నాగభూషన్, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

సోన్, డిసెంబర్ 8: పాఠశాలకు వెళ్లని పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలని మిషన్ శక్తి బృంద సభ్యులు జ్యోతి, మౌనికలు అన్నారు. శుక్రవారం నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆడపిల్లను రక్షించడం, ఆడ పిల్లను చదివించడం కార్యక్రమంలో భాగంగా బాలింతకు మొక్కను అందజేసి నాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజమణి మల్లేశ్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆయాలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

బాధిత కుటుంబానికి సరుకులు అందజేస్తున్న వరల్డ్‌విజన్ సంస్థ ప్రతినిధులు

లక్ష్మణచాంద, డిశంబర్ 8: మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామానికి చెందిన బాలుడు ఆకురిషీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిగా శుక్రవారం వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ, బాధిత కుటుంబానికి తనవంతు సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్‌విజన్ సంస్థ ప్రతినిధి కరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నర్సాపూర్‌జి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపవో అంజికుమార్

నర్సాపూర్‌జి డిసెంబర్ 8: మండలంలోని చాక్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి అంజి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మిమోసపోవద్దని చెప్పారు. వరిధాన్యానికి 15శాతం తేమ వచ్చేలా చూడాలన్నారు. అలాగే లారీలను త్వరగా లోడ్ చేసి పంపాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జి సంతోశ్ వ్యవసాయ విస్తరణ అధికారి గణేశ్,రైతులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో కూలీలు పాల్గొనేలా చూడాలి

● ప్రత్యేకాధికారి శ్యాంరావ్

లక్ష్మణచాంద, డిశంబర్ 8: ఉపాధిహామీలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్యాంరావ్ రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలోని సమావేశ మందిరంలో ఉపాధిహామీ సిబ్బంది తో వారం వారి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలలో మొక్కల బ్యాగులను మట్టితో నింపడాన్ని సత్వరం పూర్తిచేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో 100 శాతం ఇంటిపన్ను వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కొనుగోలు సత్వరం పూర్తిచేయాలని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరోద్దిన్, ఏపీవో ప్రమీల, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్యాంరావ్ రాథోడ్

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

● మండల ప్రత్యేకాధికారి శ్రీకళ

మామడ, డిసెంబర్ 8: నర్సరీల్లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని జిల్లా పౌర సరాఫరాల మేనేజర్, మండల ప్రత్యేకాధికారి శ్రీకళ అన్నారు. శుక్రవారం మండలంలోని కొరిటికల్ గ్రామంలోని నర్సరీ,పల్లె ప్రకృతివనం, లింగాపూర్ పానికి వనాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కల పెంపకంతో పాటు నాటిన ప్రతి మొక్కను బతికించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు సురేశ్, రాణి, ఫిల్డ్ అసిస్టెంట్ రాజలింగం తదితరులు ఉన్నారు.

కొరిటికల్ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీకళ

జామ్‌లో పల్లెప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి గంగాధరయ్య

అభివృద్ధి పనుల పరిశీలన

సారంగాపూర్, నవంబర్8: మండలంలోని జామ్ గ్రామంలో గల సెగ్రిగేషన్‌షెడ్డు, నర్సరీ, పల్లెప్రకృతి, బృహత్‌పల్లె ప్రకృతి వనాలు, వరిధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు జామ్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ప్రత్యేకాధికారి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సరీలో పెరిగే మొక్కలపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్‌మిల్లర్లకు పంపించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఇందులో ఎంపీడీవో సరోజ, పంచాయతీ కార్యదర్శి అశోక్, హెఎం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

షీటీం సేవలను వినియోగించుకోవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 8: విద్యార్థులు షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఎస్సై సుమాంజలి అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని రాంనగర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలపై దాడులు, ఈవ్‌టీజింగ్‌లు జరిగినట్లయితే వెంటనే కళాశాల ప్రిన్సిపాల్‌కు గాని డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులకు వుమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, షీటీంను ఎలా సంప్రదించాలి, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో షీటీం సభ్యులు రమాదేవి, రాధిక, మహిళా హోంగార్డు రమాదేవి తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విద్యార్థినికి ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

లక్ష్మణచాంద, డిసెంబర్ 8: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటామని డాక్టర్ ప్రత్యూష పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతోపాటు, సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి నవిత, హెచ్‌ఈవో శేషయ్య, ఆరోగ్యసహాయకురాలు సుగుణ, ఆశాలు శారద, రత్నమాల పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

భైంసా: కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

భైంసా, డిసెంబర్, 8 : పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్రవాటిక విద్యార్థులను శుక్రవారం క్షేత్ర పర్యటనలో భాగంగా కూరగాయలు, పండ్ల మార్కెట్‌కు తీసుకెళ్లి ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా బోధించారు. అంతేగాకుండా వివిధ రకాల వృత్తుల గురించి తెలియజేశారు.